RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 19 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 172


2 లో

## కందుల ను పరామర్శించిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర

## రామతీర్థం జలాశయం నుంచి వచ్చే రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించిన కలెక్టర్

### - డంపింగ్ యార్డ్ ల పై దృష్టి సారించాలని సూచన




అగ్ని న్యూస్, ఒంగోలు:కొండెపి పరిధిలో పరిధిలోని జాళ్లపాలెం రోడ్డులో ఉన్న రామతీర్థం జలాశయం నుంచి వచ్చే రక్షిత మంచినీటి పథకాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం పరిశీలించారు. ఈ రక్షిత మంచినీటి పథకం నుండి ఏ గ్రామాల కి మంచినీళ్లు వెళతాయి అని విచారించారు మంచి నీరుని ఎన్ని రోజులకి పరీక్షలు నిర్వహిస్తారు అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టు పరిధి లోని అన్ని గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన మంచినీళ్లు అందించాల్సిందిగా ఆదేశించారు.పెద్ద కళ్ళ గుంట కి చెందిన కొల్లూరి ప్రసాద్ అనే రైతు కలెక్టర్ తో మాట్లాడుతూ కళ్ల గుంట కి 2 లో

## అన్నా క్యాంటీన్లకు కొనసాగుతున్న దాతల విరాళాలు


### - దాతలను అభినందించిన ఎమ్మెల్యే దామచర్ల





అగ్ని న్యూస్, ఒంగోలు: అన్నా క్యాంటిన్ల నిర్వహణ కోసం దాతలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు.ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ను కలిసి దాతలు తమ విరాళాల ను అందచేస్తున్నారు. ఒంగోలు నగరంలో గతంలో టీడీపీ ప్రభుత్వం 4 అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయగా,వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం క్యాంటిన్లను నడిపించేంత వరకు వుండకుండా,పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్దన్ వారి స్వంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించారు. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 32 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్ ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్దన్ ఆకలి తీరుస్తున్నారు. గురువారం నారాయణ విద్యా సంస్థల కరస్పాండంట్ కొల్లా సౌజన్య వారి కుమార్తె శైలజ 1,00,000 రూపాయలు,జంపాణి కృష్ణమోహన్ 25,000 రూపాయలు, చేకూరి పూర్ణచంద్రరావు 20,000 రూపాయలు,అగ్రికల్చర్ ఎ ఓ పోతినేని వెంకట్రావు 50,000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాస్,జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, పాల్గొన్నారు.

# విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ జర్నలిస్టులు




అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా, జర్నలిస్టులపై వైసీపీ పార్లమెంటు సభ్యులు విజయ సాయిరెడ్డి తన స్థాయి మరచి దిగజారుడు తనంతో మాట్లాడడం అమానుషమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ విమర్శించారు.ఇటీవల మీడియా సంస్థల జర్నలిస్టులపై విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం ఉదయం జర్నలిస్టులు స్థానిక ప్రెస్ క్లబ్ నుండి కోర్టు సెంటర్ లో వున్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్వీ రమణ మాట్లాడుతూ మీడియా సంస్థలను బ్లాక్ మెయిల్ చేసే విధంగా విజయ సాయిరెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని, ప్రజా ప్రతినిధులుగా ఉన్న సమయంలో వారిపై ఆరోపణలు వచ్చినప్పుడు నిరూపించుకునే ప్రయత్నం చేసుకొని నిర్దోషిగా బయటపడాలి కానీ హెచ్చరించే ధోరణితో మాట్లాడి, మీడియాను నియంత్రించాలని అనుకోవడం మూర?త్వమని అన్నారు.దేశంలోనే పెద్దల సభగా పేరుగాంచిన రాజ్యసభ సభ్యునిగా ఉన్న విజయసాయిరెడ్డి ఒక సాధారణ పౌరుడిలా విచక్షణ కోల్పోయి జర్నలిస్టుల మీద విరుచుకు పడడం ఆయన నైజాన్ని గుర్తుచేస్తుందని విమర్శించారు. ఎంపీ పదవిలో ఒక్క క్షణం కూడా కొనసాగే నైతిక హక్కు విజయసాయిరెడ్డి కి లేదని, తక్షణమే ఆయన తన పదవికి 2 లో

## కందుల ను పరామర్శించిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: కాలికి ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని, గురువారం కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరామర్శించారు. పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల కందుల స్వగృహంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కందులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇద్దరూ కొద్ది సేపు రాజకీయ వ్యవహారాలు, నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితుల గురించి మాట్లాడుకున్నారు. విశ్రాంతి తీసుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి కి సూచించారు. వీరితో పాటు ఈ భేటీలో కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి కూడా పాల్గొన్నారు.

## రామతీర్థం జలాశయం నుంచి వచ్చే రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

వెళ్లాలంటే రోడ్డు అను కొని చెత్తాచెదారం పేరుకుపోయి రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించిన కలెక్టర్, అధికారులు వివరణ అడగగా,కొండేపిలో డంపింగ్ యార్డ్ లేనందున చెత్తని చెరువు పక్కన ఉన్న రోడ్డుకి ఇరువైపులా పోస్తున్నామని తెలియజేయడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొండపి లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

## విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ జర్నలిస్టులు

మొదటి పేజీ తరువాయి

రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలను జర్నలిస్టులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ముఖ్యంగా ప్రజాసంఘాలు తీవ్రంగా తప్పు పడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక ముందే విజయ్ సాయి రెడ్డి తన తప్పులను సవరించుకొని క్షమాపణ చెప్పాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ కోరారు. అనంతరం విజయ సాయి రెడ్డి తన ఎంపి పదవికి రాజీనామా చేయాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ యూనియన్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే అన్ను, యూనియన్ నాయకులు బి వి సుబ్బారావు తో పాటు పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి

**- జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్**




అగ్ని న్యూస్, గిద్దలూరు: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పక హెల్మెట్ ధరించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ తెలిపారు.హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశముల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు, వెనక కూర్చున్న వారికి హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ రక్షణ కలిగించుకునే అవగాహన కొరకై గురువారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణం నుండి గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద కూరగాయల మార్కెట్ నుండి కుమ్మరంకట్ట సెంటర్ వరకు హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఓంకార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ గిద్దలూరు వారు ప్రసంగిస్తూ ద్విచక్ర వాహనం నడిపేవారు వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రయాణంలో రక్షణ పొందుతారని తెలియజేశారు.గిద్దలూరు పట్టణమునందు హైవే ఉండటం వలన ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని ద్విచక్ర వాహన దారులు, వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించి సురక్షితముగా వారి గమ్యాలకు చేరుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. .ఈ కార్యక్రమంలో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, గిద్దలూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ తోట శ్రీనివాసులు, గిద్దలూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి. శేషశయనారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె ఉస్మాన్ షరీఫ్ ,సెక్రటరీ ఉదయగిరి మల్లికార్జున రావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, గిద్దలూరు సీఐ సోమయ్య ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు, పోలీస్ అధికారులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణం శెట్టి పల్లి లో ఘనంగా మొహర్రం వేడుకలు



అగ్ని న్యూస్, గిద్దలూరు:మండలం కృష్ణంశెట్టిపల్లిలో బుధవారం మొహర్రం పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు పీర్ల చావడిలో పీర్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో పీర్లను మోస్తూభక్తులు నిప్పులను తొక్కి తమ భక్తిని చాటుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా కృష్ణంశెట్టిపల్లి గ్రామంలోమొహర్రం పండుగ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రోడ్లపై గుంతలు పూడ్చాలని వినతి




అగ్ని న్యూస్,గిద్దలూరు: నల్లబండ బజార్, శేషారెడ్డి వీధిలో రోడ్డు దుస్థితి దారుణంగా ఉంది.ఇంటి కోలాయి కనెక్షన్ కు రోడ్డును తవ్వి సరిగా పూడ్చక పోవటంతో రోడ్డు గుంతలమయంగా మారింది.బురదలో ఇరుక్కొని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డుకు అడ్డంగా తవ్విన గుంతను నగర పంచాయతీ అధికారులు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు .

## విద్యార్థులకు పలకల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు , అదే గ్రామానికి చెందిన జవ్వాజి రాఘవ రెడ్డి విద్యార్థులకు 3000 రూపాయల విలువ గల పలకలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ తల్లి తర్వాత గురువు ప్రధాన స్థానం ఉంటుందని కాబట్టి విద్యార్థులు గురువులు చెప్పిన నైతిక విలువలను పాటిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని తెలియజేశారు. ఎవరైనా నిరుపేదలుగా ఉన్న విద్యార్థులకు నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. అలాగే గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని మొక్కలకు నా వంతు సహకారం అందిస్తానని తెలిజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యా యులు కె యర్రయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతుందని ఇంకా గ్రామంలో దాతల సహకారంతో మంచి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏవి నారాయణరావు ఏ కవిత ఎస్ నిర్మల పి సీతమ్మ పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో



అగ్ని న్యూస్,కొమరోలు: పట్టణంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని గురువారం ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు, టిడిపి నాయకులు సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ చౌక ధరల దుకాణంలో బియ్యం, కందిపప్పు బహిరంగ మార్కెట్లలో కన్నా తక్కువ ధరకే అందిస్తున్నామని ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు తెలిపారు. బహిరంగ మార్కెట్లలో మంచి రకం బియ్యం 55 రూపాయలు ఉండగా 49 రూపాయలకే అందిస్తున్నామని కందిపప్పు 181 రూపాయలు ఉండగా 160 రూపాయలకే అందిస్తున్నామని ఎమ్మార్వో మల్లికార్జున నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు నారాయణ,టిడిపి పట్టణ అధ్యక్షుడు, ఎంపీడీవో, టిడిపి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పంట సాగుదారు హక్కుపై కౌలు రైతులకు అవగాహన



అగ్ని న్యూస్, మార్కాపురం:మండలంలోని కొండేపల్లి,రామచంద్రాపురం, మాల్యవంతునిపాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, కావున గ్రామంలోని కౌలు రైతులు మీ యొక్క ధరకాస్తులను వీ.ఆర్.ఓ లకు ఇవ్వాలని తెలియజేసారు. దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డులు ఇస్తారని తెలియజేసారు. పంట రుణాలు, ఈ- పంట నమోదు, పంట నష్టపరిహారం, పంటల భీమా, పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొండేపల్లి, రామచంద్రాపురం, మాల్యవంతునిపాడు గ్రామాల వీ.ఆర్.ఓ లు వీ.ఏ.ఏ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

19 శుక్రవారం , జులై 2024

# ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డుకు మరమ్మతులు



అగ్ని న్యూస్,అర్ధవీడు: మండలంకొని నాగులవరం, కంభం రోడ్డు కు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారుల ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు.గురువారం రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టిన స్థానిక నాయకులు గత కొద్దిరోజులుగా దెబ్బతిన్న రోడ్డుతో వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లుగా టిడిపి నాయకులు తెలిపారు.

# బాబా జీవిత చరిత్ర సప్తహ పారాయణం ముగింపు







అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని నెహ్రూ బజార్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నందు జూలై నెల 11 వ తేది నుండి సుమారు 650 మంది సాయి భక్తులు గ్రూప్ ల వారీగా రాత్రింబవళ్ళు వారం రోజులు పారాయణం చేసి 14 వ తేది గురువారం తో ఫల శ్రుతి చేసి పారాయణం ముగించి ఆ తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.సాయంత్రం సినీ గాయకులు కె. సైలజ, బి.భారతి, బి బాలరాజు గాయని గాయకుల చే భక్తి గీతాలు పాట కచ్చేరి కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమమును మందిర ప్రెసిడెంట్ పేరం సత్య నారాయణ, ఉపాధ్యక్షులు రామడుగు నాగ గోపి, కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగరాజు, జాయింట్ కార్యదర్శి చీతిరాల పవన్, ఖరీం కమిటీ సభ్యులు సురే నాగేశ్వర రావు, గోపి శెట్టి కొండయ్య,కొప్పరపు రమేష్,విజయ్,మస్తాన్ రావు , గోపాలుని కృష్ణ మోహన్, వేంకటేశ్వర రెడ్డి,రమణారెడ్డి, సాయిబాబా, మధు, మహిళా సభ్యులు భక్తులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్డుపై అవస్థల ప్రయాణం



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని పాములపల్లి రోడ్డు దుస్థితి అధ్వాన్నంగా తయారైంది. గుంతల మయమైన రోడ్డుపై అవస్థల ప్రయాణం చేస్తున్నామంటూ ప్రయాణికులు వాపోతున్నారు. ఈ రోడ్డు గుంతల మయమై ఇప్పటికీ ఎన్నో సంవత్సరాలు దాటిన అధికారులు పట్టించుకోలేదని ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పాములపల్లి ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# జనసేన సభ్యత్వ పోస్టర్ ఆవిష్కరణ



అగ్ని న్యూస్,కంభం: జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం కంభం గ్రామంలోని కాల్వ బాల రంగయ్య కార్యాలయంలో క్రియా శీలక సభ్యత్వం సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు,జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య,మండల అధ్యక్షులు తాడశెట్టి ప్రసాద్, కలగొట్ల అల్యూరయ్యా,సందు నారాయణ,కర్ణ శివ,గుర్రాల రామకృష్ణ,రంగయ్య, నార నారాయణ,వీరణాల గోపాల కృష్ణ, వాలంటీర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణంలో వరుస దొంగతనాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.మండలంలోని గిద్దలూరు కొంగలవీడు రోడ్డులో వెంకటేశ్వర్లు అనే ఆర్మీ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. లక్ష రూపాయల విలువచేసే వస్తువులు అపహరణకు గురైనట్టు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు నుండి చిత్తూరు జిల్లా కుప్పం కు బదిలీపై వెళ్తున్న గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



అగ్ని న్యూస్,కొమరోలు: కొమరోలు మండలం ఇడమకళ్ళు గ్రామ సమీపంలో నున్న వ్యవసాయ భూమిని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గురువారం పరిశీలించారు. వ్యవసాయ భూమి ని, వ్యవసాయేతర భూమి గా మార్చాలని రైతు అర్జీ పెట్టుకోవడంతో, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గురువారం సర్వే నంబర్ 81 లో ఉన్న వ్యవసాయ భూమిని స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట కొమరోలు తహశీల్దారు మల్లికార్జున నాయుడు,వి ఆర్ ఓ రమణ,సర్వేయర్ శ్రీనివాస రెడ్డి,భూమి యజమానులు ఉన్నారు.



## కౌలు రైతులు సి.సి.ఆర్ సి కార్డులను పొందాలి

### - ఏఓ హరి జవహర్లాల్ నాయక్



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: మండలంలోని యడవల్లి, దోర్నాల 3 సచివాలయాల పరిధిలో గురువారం కౌలు రైతుల హక్కు పత్రాల మంజూరు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి హరి జవహర్లాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలను అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తప్పనిసరిగా కౌలు రైతులు తాము సాగు చేసే భూముల పైన కౌలు సాగు హక్కు దారుల పత్రాలను, గ్రామ రెవిన్యూ అధికారుల నుండి పొందాలని సూచించారు. ఆ విధంగా పొందడం వలన భవిష్యత్తులో వారు సాగు చేసే పంటలను ఈ పంట నమోదు, ప్రభుత్వం నుండి వచ్చు రాయితీలు, పంటల బీమా సౌకర్యములు తమ పేరు పైనే నమోదు చేసుకోవడం వీలు పడుతుందని చెప్పారు. ప్రతి ఒక్క రైతు తమ సాగు భూములపై కౌలు రైతు పంటల సాగు హక్కు పత్రాన్ని తప్పనిసరిగా పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సునీత, ఆయా గ్రామాల రైతులు ఎస్.కె మౌలాలి ఈదర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిత్యావసర వస్తువుల దుకాణం ప్రారంభం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల, స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ షణ్ముఖ గోవర్ధన్ ట్రేడర్స్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు బజార్లు - పెద్ద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిటైల్ దుకాణాన్ని గురువారం దోర్నాల తహసిల్దార్ హమీద్ ప్రారంభించారు. రిటైల్ దుకాణం నందు కందిపప్పు కేవలం 160 రూపాయలకు, బియ్యం మొదటి రకం 49 రూపాయలు,బియ్యం రెండవ రకం 48 రూపాయలకు రిటైల్ దుకాణం నందు అందుబాటులో ఉన్నట్లు మండల ఎన్ఫోర్స్మెంట్ డిటి తిరుపతిరెడ్డి తెలియజేశారు.ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని మండల తహసిల్దార్ హమీద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, శ్రీ షణ్ముఖ గోవర్ధన ట్రేడర్స్ ప్రొప్రయిటర్ పబ్బతి సుబ్బారావు, మండల రెవెన్యూ సిబ్బంది, సునీత, ఏడుకొండలు, కాశి ఈశ్వర్ రెడ్డి, వెలుదండి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth
19 శుక్రవారం , జులై 2024

## క్రియాశీల సభ్యత్వం నమోదు పై జనసేన నాయకుల సమావేశం




అగ్ని న్యూస్,మార్కాపురం: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు గురువారం సాయంత్రం పార్టీ ముఖ్య నేతలతో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ను జనసేన నాయకులతో కలిసి ప్రారంభించారు.అలాగే ఈ సమావేశంలో జనసేన నాయకులతో ఎన్డీఏ కూటమి పార్టీలతో సమన్వయం పాటించి ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటి సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, ఆవుల వెంకట్, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ కు వచ్చిన వారికి మర్యాద ఇవ్వండి

**- ఎస్పీ దామోదర్**




అగ్ని న్యూస్, ఒంగోలు:పోలీస్ స్టేషన్కు వచ్చిన వారిపట్ల స్టేషన్ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ దామోదర్ స్పష్టం చేశారు. ఆయన గురువారం ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారి పట్ల మర్యాదగా నడుచుకోవాలి అని ,వారికి సకాలంలో స్పందించి, తగిన న్యాయం చేయాలి అని ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది కి సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.



# గూడూరు పట్టణంలో దారుణం

## - హెడ్ కానిస్టేబుల్ తల పగల గొట్టిన బెంగాల్ వాసి



అగ్ని న్యూస్,గూడూరు: పట్టణంలోని సాధు పేట సెంటర్లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దాసు, మరో కానిస్టేబుల్ టీ తాగేందుకు బైకు ఆ దిగి నడిచి దుకాణం లోపలికి వస్తుండగా వెనక వైపు నుండి హఠాత్తుగా వచ్చినలల్తూ కలిండి అనే పశ్చిమ బెంగాల్ కు చెందిన 24 ఏళ్ల ఉన్మాది హెడ్ కానిస్టేబుల్ దాసు ను కర్రతో తల వెనక వైపు కొట్టడంతో తలకు తీవ్ర ఘాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు,ఇది చూసి వెంటనే స్పందించిన పక్క నే ఉన్న కానిస్టేబుల్ స్థానికులు నిందితుడిని పట్టుకొని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్ట గా నిందితుడు లల్తూ కలిండి పోలీస్ యూనిఫాం చూస్తే సైకో లా మారి పోతాడని తెలిసి పోలీసులు అవాక్కయ్యారు. కానిస్టేబుల్ పై జరి గిన దాడి ఘటన మొత్తం అక్కడ ఉన్న సీసీ కెమరా రికార్డులో నమోదయింది.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)